# స్త్రీల సమాజములు

## 589 బైబిలు స్త్రీల సేవ

రా –తోడి (చాయ : ఘనదేవుని తనయుండ) తా –రూపకము

మన దేశంబున క్రీస్తు – సువార్త వ్యాపించుటకు – మార్గంబు స్త్రీలంచు – మరువకమ్మ – పనిబూని ప్రభుకొరకు – పరదేశంబులయందు – ఘనురాండ్రు చేయుపనుల్ – వినలేదమ్మా? ॥

1. సాటియైనటువంటి – సాయంబవై పతికి – లోటులేకుండ నెపుడు – లోబడు మమ్మ = పాటుపడి నీ సుతుల – భయభక్తితో పెంచి – నాటుము మదిలోన బోధ – నమ్ములమ్మ ॥
2. అన్నపానములందు నలవాటులందు నీ – పన్యులకు మాదిరి – వగుదు వమ్మ = నిన్ను నీ పనుల గమ – నించి పరీక్షించు –చున్నవారింట బైట – నున్నారమ్మ॥
3. ఘనుఁడౌ దేవుని వాక్య – మును జదివియో వినియో – దిన మేకాంతముగ ప్రార్థించు మమ్మ = నినువలెను నీ పొరుగు – నెలఁతుల ప్రేమింపవలె – వినుమ దూషింపక దీ – వించు మమ్మ ॥
4. పనులెన్నో నీ కున్న – ప్రభు యేసు శుభవార్త దినమున కొక్కరికైన – దెల్పుమమ్మ – ఒనరంగా నేఁడాది – కొక యాత్మనైన నిక = నెనరుతో రక్షింప నేర్చుకొమ్మ ॥
5. ఎల్లసేవకుల కొర = కెల్లప్పుడు ప్రార్థింప – తల్లుల సమాజమునకు – చెల్లు నమ్మ – పల్లెలో శుభవార్త – ప్రభవింపవలెనన్న – తల్లులే మంచి సా – ధనములమ్మ॥

– మల్లెల దావీదు

# విశ్వాస ప్రమాణము

## 590 అపోస్తలుల విశ్వాస ప్రమాణము

రా –జంఝూటి (చాయ : దుష్టుల తలపున) తా –ఆది

పరలోక భూలోకంబులకును – బ్రభువును సృష్టికర్తయునౌ = పరమ శక్తుఁడౌ తండ్రి దేవుని – భక్తితో నమ్ముచు నున్నాను ॥పరలోక॥



1. ఆయన యద్వితీయ సుతుండౌ – నా యేసుని నమ్ముచు నుందు = నాయన పరిశుద్ధాత్మ వలనఁ గ – న్యా మరియమ్మకు జన్మించెఁ ॥బరలోక॥
2. పొంతి పిలాతు అధికారంబునఁ – బొంది సిలువ బాధను మృతుఁడై = యంతట భూస్థాపనముఁ జేయఁబడి – యదృశ్య లోకమునకు దిగెను ॥పరలోక॥
3. మరి మూఁడవ దినమునఁ జనిపోయిన– మనుజులలో నుండియు లేచి = పరలోకంబున కెక్కి తండ్రి కుడి – పార్శ్వంబునఁ గూర్చున్నాఁడు ॥పరలోక॥
4. అక్కడ నుండి బ్రతికియున్న జను–లందరిఁ జనిపోయినవారిఁ = జక్కంగను విమర్శించుటకును – జను నని నమ్ముచునున్నాను ॥పరలోక॥
5. పరిశుద్ధాత్మను నమ్ముచు నుందును – బావన సార్వత్రిక సభను = ధర నైక్యతఁ బాపక్షమఁ బునరు – త్థాన సుజీవము నమ్ముదు నామేన్ ॥పరలోక॥

– మల్లెల దావీదు

## 591 అపోస్తలుల విశ్వాస ప్రమాణము

రా –నాధనామక్రియ (చాయ :శరణు శరణు యేసు) తా –రూపకము

త్రైక దేవుఁడ యెహోవ – దేవు – నే నమ్మి సేయుదు సేవ – దేవ = పరలోక భూలోక – ముల నెల్లఁ బుట్టించి – పాలించు తండ్రి దే – వుని నమ్మెదను నేను ॥త్రైక॥

1. శ్రీ దేవసుతుఁ డేసు క్రీస్తే – యేక – చిరజీవ నాధుండు నాకే – దేవ = కన్య మరియమ్మ గ– ర్భమున జన్మించిన – కరుణగల దేవునిఁ – గూర్మితో నమ్మెదఁ ॥ద్రైక॥
2. పొంతి పిలాతు కాలమున – యేసు – పొంది శ్రమలను సిలువమీద – దేవ = కొట్టఁబడి చనిపోయి – పెట్టఁబడి భూమిలో – మూఁడవ దినమందు – మృతి గెలిచి లేచెను ॥త్రైక॥
3. పరలోకమున కెక్కె యేసు – క్రీస్తు – పరమతండ్రికిఁ గుడివైపు = దేవ సింహాసనముమీఁద – స్థిరముగాఁ గూర్చుండి – యున్నాఁడు చిరన్యాయ – కర్తయై యున్నాఁడు ॥త్రైక॥